# అక్షరశక్తి

The Power of Pen

Evening Daily



సంపుటి: 20 | సంచిక: 284 | వరంగల్ | శనివారం, 15 ఆగస్టు 2026 | పేజీలు: 5





# మువ్వన్నెల రెపరెపలు

### హన్మకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

4

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ., గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. హన్మకొండ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. - అక్షరశక్తి, హన్మకొండ



# కేంద్ర పాలకులకు దేశం గురించి పట్టింపు లేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

కేంద్ర పాలకులకు దేశం గురించి పట్టింపు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పాకిస్థాన్ కంటే గొప్పగా ఉన్నామని మనల్ని మత్తులో పెడుతున్నారని చెప్పారు. నిజానికి మనం ఎవరితో పోల్చుకోవాలని ప్రశ్నించారు. మతం మత్తులో పడి మనం ఎక్కడికో కొట్టుకుపోతున్నామని అన్నారు. - అక్షరశక్తి, హైదరాబాద్

2

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సందేశాన్నిచ్చారు. దేశ స్వాతంత్ర్య కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.







## ఉత్తమ అవార్డు అందుకున్న మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ వందన



**అక్షరశక్తి, ములుగు :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పురస్కరించుకొని శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటాపూర్ మండలానికి చెందిన ఉద్యోగులకు, అధికారులు మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు తీసుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ వందన సైతం మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వందనను కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుఅభినందనలు తెలియజేయటం తోపాటు ఘనంగా సన్మానించారు.

## ఆధారం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా

- **నిరుపేద కుటుంబాలకు చేయూతగా ఎన్ఎఫ్‌బీఎస్ పథకం**
- **1,318 కుటుంబాలకు రూ.2.39 కోట్ల ఆర్థిక సహాయం**
- **765 మహిళా సంఘాలకు రూ.72.50 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు**
- **లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రి సీతక్క**

**అక్షరశక్తి, ములుగు :** నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన ములుగు జిల్లాలోని 1,318 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ.2 కోట్ల 39 లక్షల ఆర్థిక సహాయం, 765 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.72 కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మహిళా సంఘాలు తమ జీవనోపాధి కార్యకలాపాలను విస్తరించుకొని, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.



# ఉత్తర తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగమే వెన్నెముక

- **టిజిఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**




**అక్షరశక్తి, హన్మకొండ :** తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో ఉత్తర తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ రంగమే వెన్నెముక అని, ఇంధన స్వావలంబన దిశగా సోలార్, బ్యాటరీ స్టోరేజ్ సాంకేతికతల వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని టిజిఎన్పీడీసీఎల్సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హన్మకొండ నక్కలగుట్ట విద్యుత్ భవన్ ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలాపించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పూలతో నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆఫీసర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అలాగే కార్పొరేట్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 రోజులలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు సీఎండీ గారి చేత అందచేశారు . ఆరు క్రీడాంశాల్లో పోటీలు టీజీఎన్‌పీడీసీఎల్ నిర్వహించిన టోర్నమెంట్‌లో వాలీబాల్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్ తదితర క్రీడాంశాల్లో పురుషులు, మహిళలకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వాలీబాల్: పురుషుల వాలీబాల్‌లో ఖమ్మం జట్టు విజేతగా, వరంగల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. బ్యాడ్మింటన్: పురుషుల టీమ్ ఈవెంట్‌లో వరంగల్ విజేతగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచింది. పురుషుల ఓపెన్ సింగిల్స్‌లో వరంగల్‌కు చెందిన హరీష్ విజేతగా నిలిచారు. పురుషుల ఓపెన్ డబుల్స్‌లో కూడా వరంగల్ జట్టు విజయం సాధించగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచింది. మహిళల ఓపెన్ సింగిల్స్‌లో వరంగల్ విజేతగా, కార్పొరేట్ కార్యాలయం రన్నరప్‌గా నిలిచాయి. మహిళల ఓపెన్ డబుల్స్‌లో ఖమ్మం విజేతగా, కార్పొరేట్ కార్యాలయం రన్నరప్‌గా నిలిచింది. క్యారమ్ : పురుషుల క్యారమ్స్ టీమ్ ఈవెంట్‌లో వరంగల్ విజేతగా, నిజామాబాద్ రన్నరప్‌గా నిలిచాయి. పురుషుల ఓపెన్ సింగిల్స్, ఓపెన్ డబుల్స్ విభాగాల్లో కూడా వరంగల్ విజయం సాధించింది, నిజామాబాద్ రన్నరప్‌గా నిలిచింది. మహిళల ఓపెన్ సింగిల్స్, ఓపెన్ డబుల్స్‌లో ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. మహిళల ఓపెన్ డబుల్స్‌లో కార్పొరేట్ కార్యాలయం రన్నరప్‌గా నిలిచింది. టేబుల్ టెన్నిస్: పురుషుల టీమ్ ఈవెంట్‌లో కరీంనగర్ విజేతగా, కార్పొరేట్ కార్యాలయం రన్నరప్‌గా నిలిచాయి. పురుషుల ఓపెన్ సింగిల్స్‌లో వరంగల్ విజేతగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచాయి. పురుషుల ఓపెన్ డబుల్స్‌లో వరంగల్ విజేతగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచింది.

మహిళల ఓపెన్ సింగిల్స్‌లో ఖమ్మం విజేతగా, కార్పొరేట్ కార్యాలయం రన్నరప్‌గా నిలిచింది.

చెస్: పురుషుల చెస్ టీమ్ ఈవెంట్‌లో ఖమ్మం విజేతగా, వరంగల్ రన్నరప్‌గా నిలిచాయి.

మహిళల బోర్డ్ ప్రైజ్ చెస్‌లో 1వ బోర్డులో ఖమ్మం, 2వ బోర్డులో కార్పొరేట్ కార్యాలయం, 3వ బోర్డులో ఆదిలాబాద్, 4వ బోర్డులో నిజామాబాద్ ప్రతిభ కనబరిచాయి. క్రికెట్ : ఉత్కంఠభరితంగా సాగిన పురుషుల క్రికెట్ పోటీల్లో ఖమ్మం జట్టు విజేతగా, వరంగల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఓవరాల్ ఛాంపియన్లు పురుషుల విభాగం:ఉమ్మడి వరంగల్, మహిళల విభాగం : ఉమ్మడి ఖమ్మం సర్కిళ్లకు అందచేశారు. 18 సర్కిల్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినవారికి ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. తిరుపతి రెడ్డి, టి . మధుసూదన్,సి. ప్రభాకర్, సీవీవో బోనాల కిషన్ , సి.ఈలు: కె .తిరుమల్ రావు, జయవంత్ రావు చౌహాన్ , అశోక్, మాధవ రావు, సురేందర్ , అన్నపూర్ణ , గౌతమ్ రెడ్డి , సీజియం లు చరణ్ దాస్ , కిషన్ , వేణు బాబు , జాయింట్ సెక్రటరీలు రమేష్, శ్రీ కృష్ణ , జియంలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పాలకులకు దేశం గురించి పట్టింపు లేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**అక్షరశక్తి, హైదరాబాద్:** కేంద్ర పాలకులకు దేశం గురించి పట్టింపు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పాకిస్థాన్ కంటే గొప్పగా ఉన్నామని మనల్ని మత్తులో పెడుతున్నారని చెప్పారు. నిజానికి మనం ఎవరితో పోల్చుకోవాలని ప్రశ్నించారు. మతం మత్తులో పడి మనం ఎక్కడికో కొట్టుకుపోతున్నామని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 80 ఏళ్ల కాలాన్ని చూసుకుంటే కొంత సంతోషం, కొంత బాధ కలుగుతుందని అన్నారు. ఇన్ని వైరుధ్యాల నడుమ కలిసి మెలసి ఉండటం మన గొప్పతనం అని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు. కానీ 80 ఏళ్ల తర్వాత కూడా జరగాల్సిన అభివృద్ధి జరగలేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికీ మన దేశంలో నీళ్లు, రోడ్లు, కరెంటు లేని ఊళ్లు ఉన్నాయని చెప్పారు. పిల్లలకు నాణ్యమైన చదువు దొరకని పరిస్థితి ఉందన్నారు. దేశం ముందుకు పోవాలనే పోరాట వీరులు త్యాగాలు చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులను పాలకులు అవమానిస్తున్నారని కేటీఆర్ అన్నారు. కేంద్ర పాలకులు గాంధీజీని అవమానించాలని చూస్తున్నారని తెలిపారు. గాంధీని చంపిన వారిని నెత్తిన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. నెహ్రూను కూడా ఈ రోజుకీ అవమానిస్తూనే ఉన్నారని అన్నారు. భారతదేశంలో సమృద్ధిగా నీళ్లు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. ఇంటింటికీ తాగు, ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చేంత వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. దేశమంతటికీ సాగు, తాగు నీరు ఇవ్వాలంటే 40 వేల టీఎంసీలు చాలు అని అన్నారు. ఇంకో 30 వేల టీఎంసీల నీళ్లు మన దేశానికి అదనంగా ఉన్నాయని చెప్పారు. 24 గంటల కరెంటు ఇచ్చే సామర్థ్యం మన దేశానికి ఉందన్నారు. కానీ పాలకులు రకరకాల సాకులు చెప్పి తప్పించుకుంటున్నారని అన్నారు. భారత దేశానికి జనాభానే పెద్ద మైనస్ అని చాలామంది చెబుతుంటారని కేటీఆర్ గుర్తు చేశారు. పొరుగున ఉన్న చైనా మనకన్నా పెద్ద దేశమని తెలిపారు. 45 ఏళ్ల కింద చైనా మనకంటే పేద దేశమని.. కానీ ఇవాళ ఎక్కడికి ఎగబాకిందని అడిగారు. నేడు అమెరికాతో పోటీపడే స్థాయికి చైనా చేరుకుందని చెప్పారు. చైనా ఎకానమీ 20 ట్రిలియన్లపైన ఉంది.. కానీ మన ఎకానమీ 3 ట్రిలియన్ల దగ్గరే ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా మన దేశ దుస్థితి ఉందన్నారు. మన పిల్లలు దేశం వదిలి విదేశాలకు ఎందుకు పోవాలని కేటీఆర్ ప్రశ్నించారు. మన దగ్గర ఎందుకు గొప్ప విద్యాసంస్థలు రాలేదని నిలదీశారు. ఇక్కడ అవకాశాల్లేకనే మన పిల్లలు విదేశాలకు పోతున్నారని చెప్పారు. అన్నీ ఉన్నా మన దేశంలో ఏం లోపించిందని ప్రశ్నించారు. మతం, ఆహారం, దుస్తులు, ఎవరి దేవుడు గొప్ప? ఇంకా ఇదేనా? అని నిలదీశారు. 80 ఏండ్ల తర్వాత కూడా కుల మతాల పేరిట పంచాయతీలేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మువ్వన్నెల రెపరెపలు
















# జాతీయోద్యమ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



**అక్షరశక్తి, హన్మకొండ :** జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రజల హక్కుల సాధన కోసం పోరాడాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. తొలుత భారతమాత, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వినయ్‌భాస్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. మహాత్మాగాంధీ అహింస, శాంతి మార్గంలో పోరాడగా.. సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో వీరులు ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తుచేశారు.

80 ఏళ్ల స్వతంత్ర భారతంలోనూ రైతులకు ఎరువులు, విత్తనాలు సక్రమంగా అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు. దేశ రాజధానిలో రైతులు ఏడాది పాటు ఉద్యమించి తమ హక్కులను సాధించుకున్నారని పేర్కొన్నారు. ఇటీవల విద్యార్థులు సైతం తమకు జరిగిన అన్యాయంపై పోరాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజల హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అహింస, శాంతియుత నిరసనల మార్గంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. సాధించిన తెలంగాణను పదేళ్లలో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమాజానికి ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెండ్ ఐటీఐలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అక్షరశక్తి, హన్మకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధి ఆరెపల్లి సమీపంలోని అసెండ్ ఐటీఐలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ కార్యక్రమాలను ఉత్సాహంగా చేపట్టారు. ఈ సందర్భంగా అసెండ్ ఐటీఐ ప్రిన్సిపాల్ జాగిలం రాజ్ కుమార్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ఆటలు, పాటలు, మార్చ్‌ఫాస్ట్‌తో పాటు కవితలు, గేయాలు వంటి విభిన్న సాహిత్య కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాగిలం రాజ్ కుమార్ మన భారతదేశ గొప్పతనాన్ని విద్యార్థులు అర్థం చేసుకునే విధంగా ఎంతో నైపుణ్యంతో వివరించి, ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సృజన, సుజిత్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి సృజన ప్రసంగిస్తూ.. ఐటీఐలో చేరడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. నేటి రోజుల్లో ఎంతో మంది ఐటీఐ విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ మంచి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని తెలిపారు. అలాగే అనేక మంది ఐటీఐ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలను సైతం సాధిస్తూ, తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఐటీఐ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను అందించి, వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తుందని తెలిపారు. ఐటీఐలో చేరితే మీకు ఉద్యోగం వచ్చే అవకాశాలు మరింత మెరుగవుతాయని, విద్యార్థులు తమకు నచ్చిన ట్రేడ్‌ను ఎంచుకుని అంకితభావంతో శిక్షణ పొందాలని ఆమె ప్రోత్సాహకరంగా సూచించారు. విద్యార్థులు కష్టపడి పనిచేసి, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని ఆమె అన్నారు. యువత తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడానికి ఐటీఐ విద్యను ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా అసెండ్ ఐటీఐ సిబ్బంది ప్రశాంత్, అఖిల్, సైదా బాబు, మౌనిక, శ్వేత, ఉమా లక్ష్మి, వేలంగని, ప్రణవ్, స్వప్నిక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎల్‌బీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అక్షరశక్తి, వరంగల్:** వరంగల్ లాల్ బహదూర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. అన్ని రంగాల్లో భారతదేశం ప్రపంచానికి ఆదర్శం అవుతుందని స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ ముందు తరాలు వారి త్యాగాల మూలాలను గుర్తించుకోవాలని 10 తెలంగాణ బెటాలియన్ ఆర్మీ వింగ్ నుండి ఎన్సిసి పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, బ్లాక్ కమాండో డ్రిల్, పిరమిడ్స్ వినూతనంగా అందరినీ ఆకర్షించాయి అని ప్రిన్సిపాల్ తెలిపారు. మొదట కళాశాల ప్రాంగణంలోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలవేసి, జాతీయ పతాకాన్ని ఎగరేసి తరువాత ఎన్సిసి కాడేట్స్ చే గౌరవ వందనాన్ని స్వీకరించారు ప్రిన్సిపాల్. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందుకున్న ఇ.వి. శ్రీనివాస్ రావు

**అక్షరశక్తి, హనుమకొండ :** సామాజిక సేవా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఇ.వి. శ్రీనివాస్ రావుకు "బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు" లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. పార్లమెంట్ సభ్యురాలు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ఈ పురస్కారం అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నిర్వాహకులకు ఇ.వి. శ్రీనివాస్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖిలా వరంగల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షరశక్తి, వరంగల్ :** ఖిలా వరంగల్ ఖుషీ మహల్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్,డి ఎఫ్ ఓ నిఖిత, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజలు, స్కూల్ పిల్లలు హాజరయ్యారు. తొలుత మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గేయాలాపన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీసు పరేడ్‌ను మంత్రి పరిశీలించారు. మంత్రి జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదికను మంత్రి గారు సందేశము ప్రజలకు వివరించారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి కొండా సురేఖ తిలకించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను పర్యావరణ, అటవీ మరియు దేవాదాయశాఖ మంత్రి వర్యులు, జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్లు పూల మాలలు, శాలువాల తో సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల డబుల్ బెడ్ రూంలు అడగగా అడిగిన వెంటనే మంత్రివర్యులు హామీ ఇవ్వడమైనది. అందుకు ప్రాంగణం అంతా కరతాళ ధ్వనులతో మారుమ్రోగాయి. ఉత్తమ అధికారులు,ఉద్యోగస్తులకు మంత్రి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం వివిధ శాఖల చే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, తదితరులు మంత్రి తో పాటు సందర్శించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# మువ్వన్నెల రెపరెపలు

- హన్మకొండలో ఘనంగా స్వాంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత



**అక్షరశక్తి, హన్మకొండ :** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ,, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందన్నారు. హన్మకొండ జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పౌర సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దేశ కోసం వారు చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, మత్స్య, గృహ నిర్మాణ, విద్య, జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను శకటాలు, ప్రదర్శనల ద్వారా వివరించాయి.





అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డిసిపి ధార కవిత, ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్ ఓ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## యాదవ మహాసభ నూతన అధ్యక్షుడిగా ముగల కుమార్ యాదవ్

**అక్షరశక్తి,హనుమకొండ:** జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడి ఎన్నికలు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి గిరబోయిన రాజయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా, షైన్ విద్యాసంస్థల అధినేత ముగల కుమార్ యాదవ్ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లాలోని 14 మండలాలకు చెందిన యాదవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్ధి రాజు యాదవ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొల్లబోయిన కిషోర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు దూడయ్య యాదవ్, దొంగల చిన్నం యాదవ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారబోయిన సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్, తమిళ్ల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ముగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. యాదవ మహాసభ కార్యకలాపాల కోసం హనుమకొండ జిల్లాలో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 14 మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బోడ్డు రవీందర్ యాదవ్, బొజ్జు సమ్మయ్య యాదవ్, బన్మ సంపత్ యాదవ్, ఎల్లావుల కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# టెక్స్‌టైల్ పార్క్ ప్రమాద మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

- ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- ఈ దుర్ఘటనకు కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం
- నిద్రమత్తులో జిల్లా అధికార యంత్రాంగం
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు



**అక్షరశక్తి, వరంగల్:** గీసుగొండ మండలం శాయంపేట హవేలీ గ్రామంలో ఉన్న కాకతీయ టెక్స్టైల్ పార్కులో గత బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదం యాజమాన్య నిర్లక్ష్యం వల్లనే అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ఆరోపించారు. ఆ పార్టీ నాయకులు టెక్స్టైల్ పార్కు లోని గణేశాయ ఎకోపెట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫ్యాక్టరీని సందర్శించి జరిగిన ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ ఫ్యాక్టరీలో ఉన్న నాలుగు యూనిట్లలోని పి ఎస్ ఎఫ్ యూనిట్లో బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు ప్లాస్టిక్ ను కరిగించే పైప్ నుండి ఆయిల్ లీక్ అయిందని అందులో పని చేసే కార్మికులు యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో అరగంటలోనే పైపులు పగిలి ఇంజన్లపై పడి మొత్తం కాలిపోయిందని వారన్నారు. ఈ ఘటన 4 వ అంతస్తులో జరిగి క్రింది రెండు అంతస్తులో కూడా అంటుకొని మొత్తం మూడంతస్తుల లోని ప్లాస్టిక్ వస్తువులు యంత్రాలు కాలిపోయాయన్నారు. ఫ్యాక్టరీ లో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగితే మంటలనార్పే రక్షణ ఏర్పాట్లు చేయడంలో ఇద్దరు కార్మికుల ప్రాణాలు కాపాడడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. మన ఇద్దరి కార్మికులకు కూడా గాయాలయ్యాయన్నారు. కంపెనీ యజమానులు చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి 12 లక్షల రూపాయలు మాత్రమే ప్రకటించారని, 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెక్స్ టైల్ పార్క్ లో ఉన్న ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులతో రోజుకు 12 గంటలకు పైగా పని చేయించుకుని వారికి 8 గంటల వేతన మాత్రమే ఇస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు నివసించే షెడ్లు పశువుల కొట్టం కంటే హీనంగా ఉన్నాయని సరైన భద్రత కుటుంబ సౌకర్యాలు లేవన్నారు వారి పిల్లలకు చదువు నేర్పేందుకు పాఠశాలలు ఏర్పాటు చేయలేదన్నారు. టెక్స్టైల్ పార్కు ఫ్యాక్టరీలలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగి కార్మికులు చనిపోయారని యజమానులు బయటికి తెలియజేయకుండా కప్పి పెట్టారని ఇప్పటికైనా జిల్లా అధికారులు మొత్తం ఫ్యాక్టరీలను తనిఖీ చేసి వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీని సందర్శించిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు నాయకులు బండి కోటేశ్వరరావు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ లవ కుమార్ తదితరులున్నారు.

# భూపాలపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**అక్షరశక్తి, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని, వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సేవకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరంగా వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఏవో ఫర్హానా, ఆర్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షరశక్తి, వరంగల్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి నిర్వహించే లాంగ్‌టర్మ్ నీట్ ఉచిత శిక్షణకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హన్మకొండ జిల్లా సమన్వయ కర్త (డీసీవో) సుధాకృష్ణ ఒ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఫౌండేషన్ సీవోఈ చిలుకూరులో బాలురు, మహేంద్రహిల్స్ ఫౌండేషన్ సీవోఈలో బాలికలకు ఉచిత శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. బాలురు, బాలికలకు 100 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 202526 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపీసీ కోర్సులో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. tgwreis.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఉచితంగా ఈ నెల 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత



**అక్షరశక్తి, ఉమ్మడి వరంగల్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పలువురు ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మట్టెవాడ పీసీ శ్రీనివాస్ కి మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సమక్షంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. అలాగే, మట్టెవాడ సీసీఎస్ క్రైమ్ పీసీ రాములుకి మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సమక్షంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదగా గూడూరు సిఐ వినయ్ కుమార్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ సమక్షంలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును టాస్క్ ఫోర్స్ సిఐ బండారి రాజు అందుకున్నారు. మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ సమక్షంలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును ఆర్ఎస్ఐ శరత్ యాదవ్ అందుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**అక్షరశక్తి, పరకాల, ఆగస్టు 15:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాలలో నిర్వహించనున్న సభను భారీ జనసమూహంతో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. పరకాలలో సీఎం సభా స్థలిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఎస్సీసీఎల్ జిల్లా చైర్మన్ ఆరూరీ సాంబయ్య, పరకాల ఎస్సీసీఎల్ నాయకులు చంద్రమౌళి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కొమ్ముల బాబు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా వైద్యం రోడ్లు ఇండ్లు, అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భవిష్యత్తులో పరకాల అభివృద్ధి కి సీఎం పర్యటన మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, యువతులు, మహిళలు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## భక్తితో పాటు దేశభక్తి పెంపొందించుకోవాలి



**అక్షరశక్తి, హనుమకొండ :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ సాయిబాబా మందిరంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మందిర చైర్మన్ మతుకుమల్లి హరిగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అంతకుముందు మందిర పూజారి కిషోర్ శర్మ భారతమాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మతుకుమల్లి హరిగోపాల్ మాట్లాడుతూ దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, దేశం పట్ల బాధ్యత, గౌరవం, జాతీయ ఐక్యత భావాలను చిన్ననాటి నుంచే పెంపొందించుకోవాలని అన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మికతకు నిలయాలే కాకుండా, సమాజంలో సేవాభావం, మానవత్వం, దేశభక్తి వంటి విలువలను ఈ కార్యక్రమంలో మందిర ధర్మకర్తలు డాక్టర్ పూస సురేష్‌కుమార్, నిమ్మల శ్రీనివాస్, మందిర సిబ్బంది రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు. జెండా వందనం అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి భావాలతో వేడుకలను నిర్వహించారు.

## రెడ్ క్రాస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షరశక్తి, హన్మకొండ(సుబేదారి):** స్వా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్. రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ ఆవరణలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్లు క్యాతం జగదీశ్వర్, కే. సతీష్‌బాబు, ఫార్మసిస్ట్ కె. స్వప్న, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు చెందిన యల్. ప్రవీణ్, యల్. మంజులలకు జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్. రవి, చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, రెడ్ క్రాస్ వైద్యులు డా. జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.